నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
1 ఫిబ్రవరి
2026

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**సిద్దిపేట,జనవరి 31(నినాదం):** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి వద్ద గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)తో పాటు సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శు క్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు డైనింగ్ హాల్‌లో మాత్రమే భోజనం వడ్డించాలని, ఇతర ప్రాంతాల్లో భోజనం వడ్డించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ, భోజనం చేసే సమయంలో క్రమశిక్షణతో కూడిన మంచి అలవాట్లను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు మరల అన్నం లేదా కూరలు కోరినప్పుడు, వారు కూర్చున్న చోటికే వెళ్లి వడ్డించాలని వంట సిబ్బందికి ఆదేశించారు. కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటిస్తూ, నాణ్యమైన మరియు రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులు కడుపునిండా తినేలా వండించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వంటగది పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఈగలు, దోమలు రాకుండా డెటాల్ వంటి శానిటైజర్లతో క్రమం తప్పకుండా శు భ్రపరచాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎల్లప్పుడూ సక్రమంగా పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కూరల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, నిర్లక్ష్యంగా వంట చేసి విద్యార్థులకు ఆహారం అందిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నాణ్యమైన సరుకులతో రుచికరమైన ఆహారాన్ని వండి విద్యార్థులకు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. డైనింగ్ హాల్‌తో పాటు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# పౌర హక్కుల దినోత్సవాన్ని మరిచిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగం



**దుబ్బాక,జనవరి 31(నినాదం):** మిరుదొడ్డి జనవరి 30న పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని జరపాలి. కుల వివక్షత అంటరానితనం నిర్మూలన లక్ష్యంగా పౌరులను చైతన్యపరచాలి. కానీ రెవెన్యూ, పోలీస్ అధికారుల నిర్లక్ష్యంతో 30 తేదీన నిర్వహించవలసిన పౌర హక్కుల దినోత్సవం మీరుదొడ్డి లో అధికారులు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో రెండు క్లాసుల పద్ధతి అంటరానితనాలు అవమానాలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు అని దళిత సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల ఒక గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించవలసిన అధికారులు ఇలా చేయడం పట్ల అధికారులపై దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇలాంటి వివక్షత చూపుతుంటే అగ్రవర్ణాలు ఎలా ఉంటారో అని ప్రశ్నిస్తున్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభం



**సిద్దిపేట జనవరి 31 (నినాదం):** నంగునూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవలు పునః ప్రారంభించినట్లు ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ తెలిపారు.ప్రభుత్వానికి సంబంధించిన దాదాపు ప్రతి పనికి ఆధార్ కార్డు తప్పనిసరి కావడంతో, ప్రజల సౌకర్యార్థం ఈ ఆధార్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ ఆధార్ కేంద్రంలో ఆధార్‌లో మొబైల్ నంబర్ మార్పు,ఫోటో మార్పు, బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి స్కాన్) సవరణలు,నూతన ఆధార్ కార్డు నమోదు, ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి బాలుడి ఆధార్‌కు బయోమెట్రిక్ నవీకరణ,చిరునామా (అడ్రస్) సవరణలు వంటి సేవలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.ఈ సేవలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా సంబంధిత ఋజువు పత్రాలు (ఆధార్ కాపీ, అడ్రస్ ప్రూఫ్, జనన ధృవీకరణ పత్రం, ఇతర ప్రభుత్వ గుర్తింపు పత్రాలు) తీసుకువచ్చి సేవలు పొందాలని సూచించారు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగా అందుబాటులో ఉన్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆధార్‌కు సంబంధించిన సవరణలు, నవీకరణలు చేసుకోవాలని ఆధార్ నిర్వాహకుడు అనంతారం నగేష్ విజ్ఞప్తి చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**సిద్దిపేట జనవరి 31 (నినాదం):** లకుడారం గ్రామానికి చెందిన దూదేకుల పర్వీన కు సీఎం రిలీఫ్ 17500 రూపాయలను చెక్కును అందజేశారు.కందూరి అయిలయ్య ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యరీత్యా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్థిక స్తోమత లేక బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంకణాల మల్లేశం మరపాక శివ పత్రి రాము అక్బర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి చల్లని చూపుతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**వంగ రాజేశ్వర్ రెడ్డి**



**సిద్దిపేట జనవరి 31 (నినాదం):** నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో బ్రహ్మాండంగా నిర్వహించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, స్వామి వారి దయతో ఆయన చల్లని చూపు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.25,000 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దువ్వల మల్లయ్య, ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి,నిమ్మ ప్రదీప రెడ్డి, సిద్దన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, మాజీ సర్పంచ్లు అరగొండ వెంకటేశం, పిల్లి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, మల్లమారి రాజు, రాధారం శ్రీనివాస్, నిమ్మ నరసింహ రెడ్డి, నిమ్మ బాపు రెడ్డి, దువ్వల చంద్రం, పెద్ది శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళలకు మునిసిపాలిటీ ఎన్నికలలో 50 శాతం వార్డు అభ్యర్థులకు కేటాయించిన మధిర శాఖ భారతీయ జనతా పార్టీ



**మధిర, జనవరి 31 (నినాదం):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మధిర మున్సిపాలిటీకి 22 వార్డులకు గాను 20 వార్డులకు పోటీ చేయడం జరుగుతుంది. 20 వార్డులలో మహిళలకు 50 పర్సెంట్ కేటాయించడం జరిగింది. అలాగే బిజెపి తరఫున మైనార్టీ అభ్యర్థిని పోటీలో ఉంచడం జరిగింది. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇచ్చినట్లయితే మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడానికి బిజెపి పార్టీ సిద్ధంగా ఉందని, అవినీతి రహిత, కమిషన్ లేని పాలన అందిస్తామని ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్, మండల ప ప్రబారి మందడం సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షుడు, వీరవల్లి రాజేష్ గుప్తా, జిల్లా కార్యదర్శులు, రామిశెట్టి నాగేశ్వరరావు, కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు ఏలూరు నాగేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, చిలువేరు సాంబశివరావు, పి రమేష్, అనగాని రామారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, కూరపాటి సురేష్, ఏసోపు, మండల నాయకులు పగిడిపల్లి కాశీ రావు, మాదిరాజు సాయిరాం, బియ్యవరపు రామకృష్ణ, బొడ్డు మాధవ, పగడాల నాగేంద్రబాబు, దుగ్గిదేవర మణికంఠ సాయి, బొట్టు రామకృష్ణ, కుంచం మల్లీశ్వరి, బొడ్డు సరిత, దోర్నాల రవీంద్ర, మహమ్మద్ గౌసుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

**సిద్దిపేట, జనవరి 31(నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసమే పనిచేస్తుందని కిసాన్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్డి మహేందర్ రెడ్డిని కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి తో కలిసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీలు ప్రవేశపెట్టి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. గత సంవత్సరం యూరియా కోసం రైతులు పడ్డ తిప్పలు ఈ సంవత్సరం ఉండవని రైతులు ఇంటి వద్దనుండే మొబైల్ ద్వారా యూరియా బుక్ చేసుకునే విధంగా ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది అన్నారు. రైతులు ఎక్కడైనా సమస్యలు ఎదుర్కొన్నట్టయితే వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు.



# నాలుగో వార్డు అభివృద్ధే నా లక్ష్యం

**కాంగ్రెస్ అభ్యర్థి బోయిన కుమారి**

**ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



**ఖమ్మం, ప్రతినిధి జనవరి 31 (నినాదం) :** ఏదులపురం మున్సిపల్ ఎన్నికల్లో నాలుగో వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయిన కుమారి తన గెలుపుకోసం ప్రజల మద్దతు కోరారు. శనివారం నిర్వ హించిన ఎన్నికల ప్రచార కార్యక్ర మంలో కుమారి మాట్లాడుతూ, నాలుగో వార్డులో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.నాయకు రాలుగా అధికారాన్ని అనుభవిం చేందుకు కాకుండా, సేవకురాలుగా ప్రజల మధ్య ఉంటూ పనిచేయా లనే సంకల్పంతోనే తాను ఎన్నికల బరిలో నిలిచానని బోయిన కుమారి తెలిపారు. తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, దెబ్బతిన్న రహదారులు, పారిశు ధ్య లోపాలు, వీధి దీపాల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రణాళికా బద్ధంగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.నాలుగో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉం చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను మరింత విస్తృ తంగా ప్రజలకు చేరువ చేయడంతో పాటు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా చూస్తానని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, సమస్య పరిష్కారం అయ్యే వరకు నిరం తరంగా పోరాటం చేస్తానని ఆమె తెలిపారు. వార్డులోని యువత, మహిళలు, వృద్ధుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే పట్టణాభివృద్ధి వేగవం తమవుతుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువ నాయకులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచా రాన్ని విజయవంతం చేశారు. నాలుగో వార్డు ప్రజల నమ్మకమే తనకు అతి పెద్ద బలమని బోయిన సంగయ్య పేర్కొంటూ, తమ ఆశీ ర్వాదంతో గెలిపిస్తే వార్డు అభివృ ద్ధికి పూర్తిగా అంకితమై పనిచేస్తా నని ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొట్టాలపల్లిలో, బీరప్ప తండాలో అక్రమఇసుక డంపులను సీజ్ చేసిన ధర్పల్లి తహసిల్దార్





**ఆర్మూర్, జనవరి 31(నినాదం):** నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం లోని ధర్పల్లి మండలంలో గల కోటాలపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ నాలుగు అక్రమ ఇసుక డంపుల నిల్వలను అక్రమా ర్కులుఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా బీరప్ప తండాలో అక్రమంగా ఇసుక రవాణా చేసి ఒక ప్రాంతంలో అక్రమ ఇసుక నిల్వల్ల డంపులను అక్రమ ఇసుక రవాణా దారులు అక్రమంగా అక్రమ నిల్వలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయమై చిలికి చిలికి గాలివానగా మారి రెవెన్యూ పోలీస్ అధికారుల వరకు చేరింది. ధర్పల్లి మండలంలో అక్రమ ఇసుక నిలువల డంపుల విషయమై సర్వత్ర మండలంలో చర్చనీయంగా మారింది. ఇది అధికారుల దృష్టికి వెళ్లడంతో ధర్పల్లి మండల తాసిల్దార్ శాంతా, ఆర్. ఐ. రాజేశ్వర్, దాని పెల్లి మండల ఎస్సై. రాజేశ్వర్, పోలీసుల సహకారంతో అక్రమ ఇసుక నిల్వలు ఏర్పాటు చేసిన సంఘటన ప్రాంతాలకు తరలి వెళ్లి మొత్తం రెండు గ్రామాలలో కలిపి ఐదు ఇసుక అక్రమ నిల్వలను రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో సున్నం పోసి సీజ్ చేసినట్లు ధర్పల్లి మండల తాసిల్దార్ శాంత, ఆర్. ఐ. రాజేశ్వర్, ధర్పల్లి మండల ఎస్సై,శ్రీనివాస్ తెలిపారు.



# కిడ్నాప్‌కు పాల్పడి నగదు దోచుకెళ్లిన దొంగల ముఠా అరెస్ట్

**రూ. 1,50 వేల నగదు, మూడు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన ఇంచార్జి సీఐ, ఎస్సై**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి31 (నినాదం):** ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి డబ్బులు దొంగిలించి సంచలనం సృష్టించిన ముఠాను 3వ టౌన్ పోలీసులు అరె స్ట్ చేశారు. శనివారం మూడవ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంచార్జి సీఐ సురేష్, ఎస్సై హరిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 23వ తేదీన నాందేవాడ కు చెందిన అనిల్ పాటిల్ ఛిద్రవర్ అనే బంగారం వ్యాపారస్తుడు తన వర్కర్ గంగాధర్ కి బ్యాంక్ లో 19,20,000 రూపాయలు డబ్బులు డిపాజిట్ చేసి రమ్మని చెప్పగా, నాందేవాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన గుర్తు తెలియని ఐదుగురు వ్యక్తులు ఎర్టిగా కారులో గంగాధర్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి అతని వద్ద ఉన్న రూ.19,20,000 లాక్కొని పారిపోయినట్లు తెలిపారు. బాధితుడు అనిల్ పాటిల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ద్వారా, శుక్రవారం మహారాష్ట్రకి చెందిన ముగ్గురు నిందితులు వినోద్ శంకర్ పవర్, అమర్ దామోదర్ చర్వాద్, నౌషద్ ఖాదర్ సయ్యద్ లని పట్టుకుని వారి వద్ద నుండి రూ.1,50,000, 3 సెల్ ఫోన్లు , ఒక ఎర్టిగా కారుని స్వాధీనం చేసుకుని శనివారం వారిని రిమాండ్ కి తరలించినట్లు సీఐ సురేష్ తెలిపారు. అలాగే పరారీలో ఉన్న మరొక ఇద్దరు నిందితులైన షరీఫ్, మయూర్ ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కేసును చాకచక్యంగా చేదించిన ఎస్సై, సిబ్బంది ని సీఐ సురేష్ అభినందించారు.

# సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా నిలవాలి

**కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ**



**కోదాడ,జనవరి 31(నినాదం):** సీనియర్ విద్యార్థినులు జూనియర్ విద్యార్థినులకు మార్గదర్శకంగా నిలవాలి అని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు నిర్వహించిన స్వాగత వేడుకలు, తృతీయ సంవత్సరం విద్యార్థినులకు వీడ్కోలు వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యలు పూర్తి చేసి దేశ విదేశాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విద్యార్థినులు తమ ముందున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును బలంగా తీర్చిదిద్దుకోవాలి. ముఖ్యంగా డిప్లమా ఫైనల్ ఇయర్ విద్యార్థినులు మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, విభాగాధిపతులు రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి, శివాజీ, లక్ష్మణ్, అధ్యాపక సిబ్బంది లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం, తెలంగాణ
01 ఫిబ్రవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మద్దిమేడారం జాతరలో మల్టీపర్పస్ వర్కర్ల సేవలు అభినందనీయం

**నాగరాజుపల్లి గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు**



**నల్లబెల్లి, జనవరి 31 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నాగరాజుపల్లి శివారులో ఉన్న మద్దిమేడారం జాతర సందర్భంగా వివిధ గ్రామ పంచాయతీలకు చెందిన మల్టీపర్పస్ వర్కర్లు అందించిన సేవలు మరువలేనివని నాగరాజుపల్లి గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘు తెలిపారు. జాతర నిర్వహణలో వారు చూపిన అంకితభావం ప్రజలప్రశంసలు అందుకుంటోందన్నారు. జాతర నిర్వహణ సమయంలో పరిశుభ్రత పరిరక్షణ, తాగునీటి ఏర్పాట్లు, పారిశుధ్య పనులు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో మల్టీపర్పస్ వర్కర్లు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. వేలాది మంది భక్తులు తరలివచ్చిన ఈ మహాజాతరలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విధి నిర్వహణ చేయడం ప్రశంసనీయం అన్నారు. అత్యంత రద్దీ, ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ కుటుంబాలను దూరంగా ఉంచి విధి నిర్వహణకు కట్టుబడి పనిచేసిన మల్టీపర్పస్ వర్కర్ల సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని సర్పంచ్ తెలిపారు. వారి కష్టాన్ని గుర్తించి గౌరవించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులు, సమాజం మొత్తానికీ ఉందన్నారు. ఈ సందర్భంగా మద్దిమేడారం జాతర విజయవంతంగా సాగడానికి శ్రమించిన వివిధ గ్రామపంచాయతీలకు చెందిన మల్టీపర్పస్ వర్కర్లందరికీ నాగరాజుపల్లి,గ్రామపంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతల తెలియజేస్తున్నట్లు ఎరుకల లలిత రఘు తెలిపారు.

## గద్దర్ ఆశయాల సాకారం అంటే బహుజనుల రాజ్యాధికారమే..


**నల్లబెల్లిలో గద్దర్ 77వ జయంతి కార్యక్రమం**



**నల్లబెల్లి, జనవరి 31 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తన ఆట, పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన ప్రజాకవి గాయకుడు గద్దర్ ఆశయాలను సాధించడం అంటే బహుజనులు రాజ్యాధికారం సాధించడమేనని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గద్దర్ 77వ జయంతి సందర్భంగా గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ, గద్దర్ తన జీవితంలోని ప్రతి నిమిషాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీలైన కూలీలు, పేద రైతులు, కార్మిక వర్గాల కోసం తన కలాన్ని, గళాన్ని అంకితం చేసిన ప్రజాకవిగా నిలిచారని గుర్తు చేశారు. తన ఆటల ద్వారా, పాటల ద్వారా అగ్రకుల అధిపత్య పాలకుల నియంతృత్వం, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, అణగారిన వర్గాల్లో ప్రశ్నించే చైతన్యాన్ని నింపేందుకు గద్దర్ నిరంతరం కృషి చేశారన్నారు. బహుజనులైన కూలీలు, కార్మికులు, పేదలు ఎప్పటికైనా రాజ్యాధికారం సాధించాలన్నదే గద్దర్ కల అని పేర్కొన్నారు.ఆ కలలను సాకారం చేయాలంటే అగ్రకుల పెట్టుబడిదారుల రాజకీయ పార్టీల జెండాలను మోయడం మానేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన కూలీలు, రైతులు, కార్మికులు, పేదలు తమ ఓటు హక్కును తామే వినియోగించుకొని రాజ్యాధికార దిశగా అడుగులు వేయడమే గద్దర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, నాగెల్లి శ్రీధర్, సురేష్, బూస కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డేను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు

**కలెక్టర్‌కు తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక విజ్ఞాపన**



**నల్లబెల్లి, జనవరి 31 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని అధికారులు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కి రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞాపన పత్రాన్ని పంపించారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్ పోస్టాఫీస్ నుంచి ఈ విజ్ఞాపన పంపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ, వరంగల్ జిల్లాలోని 13 మండలాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలోనిర్వహించాల్సిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం అనేక చోట్ల జరగడం లేదన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలన్న రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్‌తో పాటు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ, అధికారులు వాటిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అంటరానితనం, అస్పృశ్యత, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ, చాలా మండలాల్లో ఆ అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నారని తెలిపారు. ఫలితంగా సివిల్ రైట్స్ డే ఉద్దేశ్యమే నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే, స్పందించి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి, ఎస్సీ--ఎస్టీలను చైతన్యపరచడంతో పాటు గ్రామాల్లో సోదరీ-సోదర భావాన్ని పెంపొందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదలకు అందేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీలు సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం కావడానికి,దోహదపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కర్ణాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల అహంకారం గల ఎమ్మెల్యేలకు, ప్రజాస్వామ్యంలో చోటు ఉండకూడదు

## పాడి కౌశిక్ రెడ్డి వ్యవహారాన్ని ఖండించిన చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి, జనవరి 31 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ప్రజల ద్వారా ఎన్నుకోబడినశాసనసభ్యులు ప్రజా ప్రతినిధులుగా హుందాగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చేలా ఉండాలే తప్ప, రోత పుట్టించే విధంగా ప్రవర్తించకూడదని బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి లాంటి అగ్రకుల అహంకారంతో వ్యవహరించే ఎమ్మెల్యేలకు ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటు లేకుండా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మండల కేంద్రంలోని నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలోని వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్నసమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అప్రజాస్వామికంగా ప్రవర్తించారని ఆరోపించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన సందర్భంలో జాతరను అవహేళన చేసే విధంగా బూతులు మాట్లాడుతూ, సినిమాలో విలన్‌లా ప్రవర్తిస్తూ రోడ్డుపై బైఠాయించారనివిమర్శించారు.దీంతో జాతరకు వచ్చిపోయే భక్తులు, ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలగడమే కాకుండా, భద్రతా చర్యల నిమిత్తం విధులు నిర్వహిస్తున్న పోలీసుల పనిని అడ్డుకున్నారని పేర్కొన్నారు. పోలీసులను బూతులతో దూషించడమే కాకుండా జిల్లా ఎస్పీపై కులం, మతం రంగు పులిమి దుర్భాషలు ఉపయోగించడం ఎమ్మెల్యే పదవికి పూర్తిగా అనర్హమని ఆయన అన్నారు. ఇలాంటి ప్రవర్తన వ్యక్తిగతంగా ఎవరికైనా చెల్లవచ్చేమో కానీ ప్రజాప్రతినిధిగా మాత్రం అంగీకరించదగినదికాదన్నారు.ఇటీవల ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు గెలిపించిన ఎమ్మెల్యేలు అన్‌పార్లమెంటరీ భాష ఉపయోగించడం ఒక ఫ్యాషన్‌గా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని ప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల శక్తులు ఉపేక్షిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థనే పెకిలిస్తారని హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కూడా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఇదే తరహా ప్రవర్తనకు పాల్పడుతున్నారని అన్నారు. తమ పార్టీ కార్యకర్తలను, మండల స్థాయినాయకులను, ప్రభుత్వ శాఖలఅధికారులను కూడా పాలేరులకంటే హీనంగా దూషించే సంస్కృతి ఇటీవల కాలంలో పెరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు కూడా భయపడకుండా, ఎవరికీ అనుకూలంగా కాకుండా ప్రజల కోసం నికార్సుగా పని చేస్తే ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేవి కావని అన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలకు భయపడటం లేదా అనుకూలంగా ఉండటం వల్ల ప్రభుత్వ సిబ్బంది ఆత్మగౌరవానికి భంగం కలుగుతోందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హుందాతనంగా,మర్యాదకరంగా ప్రవర్తించే ఎమ్మెల్యేలలో రేవూరి ప్రకాష్ రెడ్డి మొదటి స్థానంలో ఉంటారని ప్రశంసించారు. గతంలో నర్సంపేట నియోజకవర్గంలో పలుమార్లు గెలిచిన ఓంకార్ ఆ తర్వాత వరుసగా గెలిచిన రేవూరి ప్రకాష్ రెడ్డి కూడా తమ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలతో, కేడర్‌తో అధికారులతో గౌరవంగా వ్యవహరించారని గుర్తు చేశారు.కరీంనగర్, వరంగల్ జిల్లాలు తెలంగాణలో ప్రగతిశీల ఉద్యమాలకు, ప్రజాస్వామిక శక్తులకు కేంద్రాలుగా ఉన్నాయని చెప్పారు. నర్సంపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులను స్వయంగా కలిసి భరోసా ఇవ్వడం మంచి ప్రజాస్వామిక సంప్రదాయమని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నవారు హుందాతనంగా, మర్యాదగా వ్యవహరిస్తేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుందన్నారు. బూతు పురాణం వల్లించే ప్రజాప్రతినిధులు ఎంత పెద్దవారైనా సరే వారి చర్యలనుప్రజాస్వామ్యవాదులు, ప్రగతిశీల శక్తులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, మాటూరి హరీష్, బూస కుమారస్వామి, నాగెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి చిల్లరవేషాలు మానుకో

- సోషల్ మీడియాలో హైప్ కోసం ఎంతకైనా తెగిస్తావా?
- చస్తా అని అంటే ఓటేసిన పాపానికి ప్రజలకు నరకం చూపెట్టాలా?
- సొంత ఊరు వీణవంకను తగల బెడుతావా
- కౌశిక్‌పై మండిపడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, జనవరి 31 (నినాదం):** వ్యక్తిగత ఇమేజ్ కోసం,అత్యుత్సాహంతో తప్పు చేయడం ఆపై క్షమాపణ కోరడం కౌశిక్ రెడ్డికి అలవాటు అయ్యిందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజున కౌశిక్ రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఒక అబద్ధపు ప్రచారాన్ని విడుదల చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను ఇబ్బందిపెడుతున్నారని కట్టు కథలు అల్లుతున్నాడని ముఖ్యమంత్రి,మంత్రులపై,కాంగ్రెస్ పార్టీపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.కోర్టు ఆదేశాలు అమలులో ఉండగా కావాలని కౌశిక్ రెడ్డి బిల్డప్ ఇచ్చి ర్యాలీగా బయలుదేరాడనీ,కౌశిక్ రెడ్డి ఓవర్ యాక్షన్ చేస్తే చట్టం తన పని తను చేసుకుంటుందని,దీంట్లో ఎవరికి మద్దతు పలకలేదని,అంతగా దర్శనానికి వెళ్ళాలి అనుకుంటే పక్కనే ఉన్న సారలమ్మ దర్శనం చేసుకోవాలి,లేదంటే సమ్మక్క సారలమ్మ వచ్చిన తేదీ నిన్న శుక్రవారం దర్శనం చేసుకోవాలి కానీ కోట్లాది మంది కొలిచే జాతరలో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం ఏంటని,జాతరలో కూడా తన రాజకీయ దురుద్దేశాన్ని చూపెట్టాడని మండిపడ్డారు.ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తామంటే కుదరదని ఇది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని కాంగ్రెస్ ప్రభుత్వం అనీ కౌశిక్ రెడ్డి ఇది గుర్తు పెట్టుకోవాలని,గడిచిన రెండేళ్లలో కాంట్రవర్సీలు తప్ప హుజురాబాద్ నియోజకవర్గానికి చేసింది ఏం లేదని అన్నారు.బేషరతుగా మైనారిటీ సోదరులకు అంబేద్కర్ చౌరస్తాలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

**హరీష్ రావు,కేటీఆర్ కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి..**

బాధ్యత గల పదవిలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే జాతరలో తన పెత్తనం నడవకపోతే వీణవంక మండలాన్ని తగలబెడుతాం అంటూ కౌశిక్ రెడ్డి మాట్లాడడం పట్ల కేటీఆర్,హరీష్ రావు సమాధానం చెప్పాలని ఇలాంటి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని మీరు మీ నియోజకవర్గంలో కూడా ఇలాంటి రాజకీయ దూషణలు చేస్తున్నారా అని ప్రశ్నించారు ప్రణవ్.ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

**పోలీసులపై ఆ భాష ఏంది కౌశిక్? సిపి గురించి మాట్లాడే మాటలేనా అవి?**

ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ వ్యవస్థను బట్టుకొని కౌశిక్ రెడ్డి నోటికి వచ్చినట్టు మాట్లాడడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు ప్రణవ్.కరీంనగర్ కమీషనర్,ఎసిపి గా ఉన్న అధికారిని పట్టుకొని మత విద్వేశాలు రెచ్చగొట్టేలాగా వ్యాఖ్యలు చేయడం,విధులకు భంగం కలిగించడం సిగ్గుచేటని,ఉద్దేశ్య పూర్వకంగా వ్యాఖ్యలు చేసి తప్పించుకుంటున్నాడని ఇలాంటివి కౌశిక్ రెడ్డికి కొత్తవి కావని గతంలో గవర్నర్,మహిళల పట్ల,అధికారుల పట్ల,కులం పేరుతో,మతం పేరుతో దూషించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని అన్నారు.కౌశిక్ రెడ్డిపై నమోదైన కేసుల తీరు చూస్తే ఒక్కటైన ప్రజా ఉద్యమం కోసం ప్రజల అవసరాల కోసం కొట్లాడలేదని ఎంతసేపు తన స్వంత లాభం కోసం చూసుకుంటున్నాడని మండిపడ్డారు..

**హుజురాబాద్,జమ్మికుంట మున్సిపల్ పీఠాలు కాంగ్రెస్ వే..**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ముందుకు వెళు తున్నామని,పట్టణాల అభివృద్ధి కొరుకు 30కోట్లు (జమ్మికుంట15, హుజూరాబాద్15) మంజూరు చేశామని,దాంతో పాటు పదేళ్లుగా జరగని పనులను ఒక్కొక్కటిగా చేస్తూ వస్తున్నామని, ఈ నెల 11 జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలని తద్వారా మున్సిపాలిటీలకు మరింత అభివృద్ధికి దోహదం పడుతుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.అలాగే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని పేదలకు అందజేసే సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసిలు అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి



**కాగజ్‌నగర్, జనవరి 31(నినాదం):** స్థానిక బాలభారతి ఉన్నత పాఠశాలలో ప్రజాకవి ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఎస్‌టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి చరణ్‌దాస్, మోక్షిత డ్యాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డోంగ్రి సంతోష్, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేడి కార్తిక్‌లు మాట్లాడుతూ గద్దర్ తన పాటలు మాటల ద్వారా అణగారిన వర్గాల గొంతుకగా నిలిచారని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజకమలాకర్‌రెడ్డి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల వినోద, మరియు విద్యార్థులు మోక్షిత, సానియా శివాణి తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు

- తహశీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్




**చేవెళ్ల జనవరి 30 (నినాదం):** సమాజంలో ఎవరి హక్కులకు భంగం కల్గించొద్దని తహశీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్లలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ...పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాలవారు సోదరభావంతో మెలగాలని సూచించారు. పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉంటేనే పౌరహక్కులను సమా నంగా అనుభవిస్తారని తెలిపారు. సమాజంలో కుల వివక్షను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫర్ హాస్టల్ వెల్ఫర్ అధికారి శ్రీపావని, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్, చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన సీఎం కప్ క్రీడలు



**పాలేరు, జనవరి 31(నినాదం):** నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామం లో నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు శనివారం విజయవంతంగా ముగిశాయి. 30, 31 రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీలకు విశేష స్పందన లభించింది. మొత్తం 6 కస్టర్ల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలలో జరిగిన పోటీ రసవత్తరంగా జరిగాయి. విద్యార్థులకు రెండు రోజుల పాటు పెందుర్తి మధుసూదన్రావు మెమోరియల్ ట్రస్టు వారు భోజన వసతి తో పాటు, బహుమతులు ప్రధానం చేశారు. దాదాపు రూ.65 వేల ను క్రీడల నిర్వహణకు అందించి దాతృత్వం ను చాటుకున్నారు. మండల స్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను గుర్తించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి,బీ.చలపతిరావు, సర్పంచ్ కట్టెకోల నాగార్జున్రావు, క్రీడల నిర్వహణ ఆర్గనైజర్ కార్యదర్శి డి.రామకృష్ణ, హెచ్చేయం. నిర్మలాకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఇరుముడి కార్యక్రమం

**ఊరూరా...అమ్మా శరణం..తిరుపతమ్మ శరణాలు..**



**పాలేరు జనవరి 30( నినాదం):** నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం తిరుపతమ్మ మాలధారణ ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 41 రోజులు పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షను పూర్తి చేసుకున్నారు. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి, నేలకొండపల్లి, పైనంపల్లి తదితర గ్రామాలలో మాలధారణ భక్తులు ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఇరుముడి సందర్భంగా భక్తులు ఆటా, పాటలతో సందడి చేశారు. ప్రతీ ఊరూరా.అమ్మ శరణం.తిరుపతమ్మ శరణం అంటూ శరణ ఘోష ను వినిపించారు. కొత్తకొత్తూరు లో జరిగిన కార్యక్రమంలో గురుస్వామి పులిపాటి శ్రీనివాసరెడ్డి. మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, సర్పంచ్ కళావతి. ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, గుగులోత్ వెంకటి. దీపిక తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లిలో సర్పంచ్ మౌనిక, తేజావత్ గిరిస్వామి, నెహ్రూ, నరేష్, మహేష్, పుల్లయ్య, నగేష్, గణేష్, సైదులు, సాయి, అంజి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలోకి దూసుకెళ్లిన స్కూటీ



**పాలేరు జనవరి 30 (నినాదం):** కోదాడ-ఖమ్మం హైవే సర్వీస్ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు పంట కాలువ లోకి పల్టీకొడుతూ దూసుకెళ్లింది. దీంతో తల్లి, కూతురు కు తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.స్థానికుల కధనం ప్రకారం వివరాలు,ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన తల్లి, కూతురు శనివారం స్కూటీ పై హైవే పక్కన సర్వీస్ రోడ్డు న బోదులబండ వైపు వెళ్తున్నారు. వెనక నుంచి లారీ వస్తుండుగా.పక్కకు జరిగే క్రమంలో స్కూటీ అదుపు తప్పి.డ్రైనేజీ లేకపోవటంతో కాలువ లోకి దూసుకెళ్లింది. సిమెంట్ ర్యాంపు కావటంతో పల్టీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇరువురు కు తీవ్ర గాయాలైయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయాణికులు గమనించి కాలువ లోకి దిగి క్షతగాత్రులను. స్కూటీ ని బయటకు తీశారు. ఇరువురును,స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు.

ఆదివారం, తెలంగాణ
01 ఫిబ్రవరి 2026

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఆదరించండి... 11వ వార్డును అభివృద్ధి చేస్తా..

ఎండీ జాహెద్



**చేవెళ్ళ జనవరి 31(నినాదం):** కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాలే తన బలమని, అదే నమ్మకంతో ప్రజల ముందుకు వచ్చానని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎండీ జాహెద్ అన్నారు. చేవెళ్ల మున్సిపల్ ఇబ్రహీంపల్లి 11వ వార్డులో గెలుపే లక్ష్యంగా శనివారం పార్టీ నాయకులతో కలిసి జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి, గత పాలనలో ప్రజలకు అందిన లాభాలను వివరించారు. ఓటర్లతో నేరుగా మమేకమైన ఆయన, తనను ఆదరించి గెలిపిస్తే వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రచారంలో గులాబీ నేతలు, యువకులు, పెద్దలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

## ఇంటింటి ప్రచారంలో పైండ్ల మధుసూదన్ రెడ్డి



**చేవెళ్ళ జనవరి 31(నినాదం):** చేవెళ్ల మున్సిపల్ 11వ వార్డు ఇబ్రహీంపల్లి అనుబంధ గ్రామమైన జాజుగుట్టాలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పైండ్ల మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలతో కలిసి ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులో ఉన్న కమలా కాలనీ, గణేష్ నగర్, బాలాజీ నగర్ కాలనీ లో ప్రచారం నిర్వహించనున్నారు.

## ఉప్పులపల్లెలో ఉచిత పశు వైద్య శిబిరం



**కమలాపూర్, జనవరి 31(నినాదం):** పశు సంవర్ధక శాఖ ఉప్పల్ పశువైద్యశాల ఆధ్వర్యంలో శనివారం ఉప్పులపల్లె గ్రామంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించారు. పాడిపశువులకు గర్భకోశ వ్యాధులు, చూడి పరీక్ష, ఎదకు రాని పశువులకు చికిత్స చేశారు. దూడలకు నట్టల నివారణ మందులు, బాహ్య పరాన్నజీవుల నివారణకు పిచికారీ మందు, పాల దిగుబడి పెంచే మందులు, కోళ్ల మందులు, ఇతర సాధారణ వ్యాధులకు సంబందించిన మందులను రైతులకు ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రోజుల్లో గ్రామాల్లో పాడి పశువులు అత్యంత అవసరం అని ఆన్నారు. పశువుల పేడ తో వ్యవసాయం లాభసాటి గా మారుతుందన్నారు. ప్రతి రైతు అధిక ఎరువులు భూమిలో వేయడం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తక్కువ వస్తుందన్నారు. అధిక రసాయన ఎరువులు వాడిన పంట నుపశువులు తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక పాడి పశువును పెంచుకొని గ్రామ అభివృద్ధి కి పాటు పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి ఏ బాలకృష్ణ, ఉప్పల్ పశు వైద్యాధికారి పవన్ మాజందర్,గోపాల్ మిత్ర చక్రపాణి, గ్రామ సర్పంచ్ ర్యాకం శ్రీనివాస్, ఉప సర్పంచ్ బూర్గుల నాగరాజు, వార్డు సభ్యులు ర్యాకం చిరంజీవి, అంబర్గొండు శ్రీనివాస్, ఎండిగే రజిత , వెంటేజ్, హిమాలయా కంపెనీ ప్రతినిధులు,పశువైద్య సిబ్బంది ,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గ్రామ సర్పంచ్ పరుశ రాముడు






**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం):** గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ పరుశ రాముడు ప్రజలకు సూచించారు. శనివారం ఏదుల మండల కేంద్రంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఊ 4 ఆధ్వర్యంలో శీతాకాల శిబిరం రెండవ రోజుకు చేరుకుంది. ముందుగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ సర్పంచ్ పరుశ రాముడు, ఉప సర్పంచ్ శేశి రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ధాంసింగ్ లు పూలమాలలు వేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి కొద్దిసేపు రోడ్లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరుశ రాముడు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారాన్ని వేయకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లోనే చేయాలని కోరారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఏదుల గ్రామంలోని మెయిన్ రోడ్, ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. స్వచ్ఛభారత్ -శ్రమదానం పాటించి, గ్రామంలోని మెయిన్ రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ళకంపలు తొలగించడం, చెత్తను తీసి పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ధాంసింగ్, డాక్టర్ రాఘువేంద్ర, వెంకటస్వామి, గ్రామ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గుడికి దారేటూ.

గ్రావియేడ్స్ పక్క నుంచి వెళ్ళండి:
ఎమ్మార్వో అన్వర్..

గ్రావియేడ్స్ స్థలాన్ని డిస్టర్బ్ చెయ్యొద్దు

నాగర్‌గూడ పోచమ్మ గుడికి, దారి సమస్య పరిశీలినకు వచ్చిన ఎమ్మార్వో..

ఏకపక్షంగా వ్యవహరిస్తున్నాడు అంటూ,
నాగర్ గూడ దళితుల ఆవేదన...

అందరికి అనుకూలంగా ఉన్న దారినే కావాలి,
లేదంటే కోసం న్యాయ పోరాటం చేస్తాం..

కలెక్టర్, ఎస్సీ కమిషన్, హ్యూమన్ రైట్స్ చేస్తాం..

నాగర్ గూడ గ్రామ దళితులు..



**చేవెళ్ల,జనవరి 31( నినాదం):** అధికారులు వచ్చి సమస్యను పరిష్కరించి సమ న్యాయం చేస్తారనుకుంటే ఏకపక్షంగా వ్యవహరించారని నాగర్ గూడ గ్రామ దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం, నాగర్ గ్రామంలో గత నాలుగు రోజులుగా దళితులు పోచమ్మ గుడికి దారి వేస్తున్న క్రమంలో బీసీ సామాజిక వర్గంలో కొందరు ఉద్దేశ పూర్వకంగా కుల వివక్ష చూపుతూ, మేము చెప్పిందే వినాలని , దాడికి ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో గురువారం రోజున షాబాద్ ఎమ్మార్వో, షాబాద్ సిఐ కి సమస్యను పరిష్కరించి కులం పేరుతో దూషించి, వివక్ష చూపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. శనివారం రోజున ఎమ్మార్వో అన్వర్ షాబాయి సీఐ కాంతారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు...

**ఎమ్మార్వో మాట్లాడుతూ...**
గుడికి వెళ్లడానికి ఏదో ఒక సైడు దారి తీసుకోండి, మీకు నచ్చినట్టుగా దారి వదలరు,గ్రావెయిడ్స్ వున్న స్థలం ఫిజికల్ గా ఉంటే చాలు రికార్డ్ అవసరం లేదు అంటూ,,గుడికి దారి ఇవ్వమంటే మీరు చెప్పినట్టుగా దారి వదలమని, మేము చెప్పినట్టుగా మీరు వినాలిఅని అన్నారు... గుడికి వెళ్లే దారి పై నిర్లక్ష్యంగా ,,గ్రావెయిడ్స్ పెంచుకోవాలని, అన్నారు..

**గుడికి దారి కోసం న్యాయ పోరాటం చేస్తాం: నాగర్ గూడ...**
మాకు సమస్యను పరిష్కరిస్తాలనుకుంటే బీసీలు చెప్పినట్టుగానే దారి తీసుకోండి అంటూ బీసీలు చెప్పింది ఎమ్మార్వో చెప్పారు.. గ్రామం అభివృద్ధి చెందుతుంది.. గుడికి వెళ్లడానికి దారి లేదు ,గ్రామానికి చెందిన అన్ని సామాజిక వర్గాలు దహన సంస్కారాలు చేయడానికి వాగు పక్కన రెండున్నర ఎకరాల భూమిలో గత ప్రభుత్వం వైకుంఠధామని కట్టించారు కదా, అక్కడ బొందలు పెట్టుకోవచ్చు కదా అని అంటే ,





గ్రావియేడ్స్ పెంచుకోవాలని, గ్రావియేడ్స్ పక్కనుంచి దారి వదిలేది లేదని ఏకపక్షంగా, మాట్లాడారని అన్నారు. ఎమ్మార్వో సమస్యను పరిష్కరిస్తారని అనుకుంటే బీసీ సామాజిక వర్గానికి చెప్పినట్టుగానే , దారి వేసుకోవాలని , వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు... మేము అడుగుతున్న దారి మా ఒక్కరి కోసం కాదు అని అందరికి అందుబాటులో ఉంటుందని, మాకు అనుకున్న విధంగా దారి కావాలని లేదంటే న్యాయ పోరాటం చేస్తాం అధికారులకు ఫిర్యాదు చేస్తాం, అవసరమైతే ఎస్సీ కమిషన్ ,, ఉమెన్ రైట్స్ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు...

# సర్పంచుల రాకతో గ్రామాల్లో కొత్త కళ

- నిత్యం ప్రజాక్షేత్రంలో సర్పంచ్లు బిజీ
- పోటాపోటీగా అభివృద్ధి కార్యక్రమాలు
- విద్య, క్రీడలకు మొదటి ప్రాధాన్యత
- ఆదర్శ గ్రామాల వైపు అడుగులు

**కోదాడ,నినాదం:** గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. గ్రామానికి ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తాడు సర్పంచ్. గ్రామ ప్రజలు సైతం తమ సుఖదుఃఖాలను సర్పంచుతో పంచుకుంటూ ఒక కుటుంబం మెలుగుతూ ఉంటారు. సర్పంచులు కూడా గ్రామ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సర్పంచ్ అంటే ఒక పదవి కాదు గ్రామ బాధ్యతగా భావించి ఎల్లప్పుడూ. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ టైం లిమిట్ లేకుండా గ్రామ అభివృద్ధి కోసం నిత్యం ఒక గ్రామ సేవకుడిగా పనిచేస్తూ ఉంటాడు. అనంతగిరి మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా సర్పంచులు లేక గ్రామపంచాయతీలు బోసిపోయాయి. ఉన్న అధికారులేమా టైంటు టైం డ్యూటీ చేసే వెళ్లి పోయేవారు. కానీ సర్పంచ్ అలా కాదు ఎప్పుడు సర్పంచ్ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి. అలాంటిది సర్పంచులు లేక గత రెండు సంవత్సరాలుగా గ్రామాలు ఇంటికి ఒక పెద్ద దిక్కులేనట్టుగా సమస్యల వలయంలో కొట్టుమిట్టాడాయి. గత నెల 15 రోజులుగా మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు నయా సర్పంచ్ రావటంతో సమస్యలు ఒక్కొక్కటిగా తగ్గుముఖం పడుతున్నాయి.

**అభివృద్ధి పనుల్లో దూకుడు..**
గెలిచిన నాటి నుండి నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ నెల 15 రోజుల్లోనే పలు అభివృద్ధి పనుల్లో దూసుకుపోతున్నారు మండల సర్పంచ్లు. గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తూ పాలకవర్గంతో కలిసి సమస్యలను పసిగడుతూ ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. గెలిచిన నాటి నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు, నర్సరీల ప్రారంభం, క్రీడా ప్రాంగణంలోని క్రీడలకు అసౌకర్యంగా ఉన్న చెట్లను తొలగింపు, వీధిలైట్లు ఏర్పాటు, రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేస్తున్నారు. గ్రామాలు కూడా నేడు ఎక్కడ చూసినా పరిశుభ్రంగా కనిపిస్తూ ఒక నూతన ఒరవడి సంతరించు కుంటున్నాయి. మండలంలోని 20 గ్రామ పంచాయతీల సర్పంచ్లు ఎవరు తక్కువ పోకుండా నేడు అభివృద్ధిలో పోటీపడుతున్నారు అనటంలో అతిశయోక్తి లేదు.




**విద్య, క్రీడలపై ప్రత్యేక ఫోకస్**
మండలంలో గెలిచిన సర్పంచ్లలో అధిక శాతం చదువుకున్న యువతే ఉన్నారు. గతానికి భిన్నంగా గ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చారు. కాబట్టి తమ సొంత డబ్బులను సైతం వెచ్చిస్తూ గ్రామాలలో అభివృద్ధి పనులతో పాటు గ్రామ యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో క్రీడలు, విద్యా పైన కూడా ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. పాఠశాలను సందర్శిస్తూ అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకుంటున్నారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రికెట్, వాలి బాల్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారు. ఇక కొంతమంది
సర్పంచులు గ్రామ ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా కొన్ని ఆసుపత్రుల సహకారంతో మెడికల్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నారు. గతానికి భిన్నంగా తమ పదవి కాలంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో ఎవరి స్టైల్లో వారు గ్రామాలను అభివృద్ధి చేయాలనే కోణంలో మండలంలోని సర్పంచ్లు ఉన్నారు.

# గుర్తు బరువాయే... కండువా కరువాయే..

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- మరోసారి భగ్గుమన్న విభేదాలు..!



**జగిత్యాల ప్రతినిధి, జనవరి 31 నినాదం):** సంసారానికి.. సహజీవనానికి చాలా తేడా ఉంటుంది. రాజీనామా చేసి కాంగ్రెస్ లోకి రండి.. లేదంటే బీఆర్ఎస్‌లోనే ఉండండి.. మధ్యలో కిరికిరి పంచాయతీలతో పార్టీ ఉనికి దెబ్బతింటుంది. ఇది ఒరిజినల్ కాంగ్రెస్ కార్యకర్తలు పడుతున్న ఆవేదన. సహజీవనాన్ని సంసారంగా చిత్రించి చిత్రీకరించే క్రమంలో జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభాసు పాలవుతుంది. చట్టాల నుంచి లొసుగులను అడ్డంపెట్టి తప్పించుకున్నా, ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ రోజుకు విమర్శల పాలవుతూ ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయి. గత రెండు సంవత్సరాల నుంచి జగిత్యాల నియోజకవర్గంలో ఉద్దెర కాంగ్రెస్, ఒరిజినల్ కాంగ్రెస్ అంటూ రచ్చ రేగుతోంది. మున్సిపల్ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో వలస కాంగ్రెస్ నాయకులకు,ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులకు మధ్య అంతర్యుద్ధమే నడుస్తుంది. మున్సిపల్ ఎన్నికల బీఫామ్ సందర్భంగా అధిష్టానం ఒక ఎక్సర్సైజ్ చేసి కొలిక్కి తీసుకొచ్చిన క్రమంలో మరో పరిణామం చోటుచేసుకుంది.

శనివారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వలస కాంగ్రెస్ నాయకుల శిబిరంలో పాల్గొని ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను హెచ్చరించే విధంగా మాట్లాడడం పట్ల వివాదానికి మరింత ఆజ్యం పోసి పోయారనే విమర్శలున్నాయి. వలస కాంగ్రెస్ నాయకులతో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు కలిసి పనిచేయాలని ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ ప్రసంగించడం పట్ల ఒరిజినల్ కాంగ్రెస్ లో అసంతృప్తి నెలకొన్నది. మున్సిపల్ ఎన్నికల బీ ఫామ్ లు కాక రేపుతున్న నేపథ్యంలో బల్మూరు వెంకట్ ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసి పోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకే వలుస కాంగ్రెస్ శిబిరాన్ని సందర్శించి కంటి తుడుపు చర్యలు గా ఈ సమావేశాన్ని అభివర్ణించవచ్చనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డికి సూచనలు చేసే స్థాయికి రావడం జగిత్యాల నియోజకవర్గం లోని ఒరిజినల్ కాంగ్రెస్ లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. రాష్ట్ర మంత్రివర్గం పీసీసీ అధ్యక్షులు కలిసి మొన్న హైదరాబాదులో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ సమస్యను కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్ వలస కాంగ్రెస్ శిబిరంలో పాల్గొనడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. శుక్రవారం రోజున బిజెపి సమావేశంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏ కండువా,ఏ పార్టీ సింబల్ తోని ఓటు అడుగుతావని ప్రశ్నించారు. పార్టీ గుర్తు మీద జరిగే ఎన్నికలు కాబట్టి కచ్చితంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంటది. కానీ గతంలో టిఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర పోషించిన ఈ నాయకులందరూ వలుస కాంగ్రెస్ ముసుగులో ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందికి గురి చేస్తున్నారని అనేక సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య కొట్టుమిట్టాడుతున్న వలస కాంగ్రెస్ బీఫామ్ ఇస్తే గెలిచిన తర్వాత మరో పార్టీ చూసుకుంటున్నారని ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు ఆక్షేపిస్తున్నారు. ఎమ్మెల్యే తో పాటు ఈ వలస కాంగ్రెస్ వాదులంతా టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి పదవులకు రాజీనామా చేసి స్వచ్ఛందంగా కాంగ్రెస్లో చేరితే గాని మనగడం ఉండదని కాంగ్రెస్ అభిమానులు చెప్తున్నారు. టిఆర్ఎస్ నాయకులు అందర్నీ తీసుకొచ్చి వలస కాంగ్రెస్ వాదులుగా ముద్ర వేసి కాంగ్రెస్ ప్రయోజనాలను దోచిపెడుతున్నారని జెండా మోసిన కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యను త్వరితగతిన ముగించకపోతే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభావం కాంగ్రెస్ పార్టీ మీద బలంగా చూపిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయి ఉండి కండువా లేకుండా వలస కాంగ్రెస్ వాదులతో మీటింగ్లో పాల్గొనడం పట్ల కాంగ్రెస్ అభిమానులు ఇదేంటని ప్రశ్నిస్తున్నారు. వ్యక్తిగత అవసరాల కోసం పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెడితే సహించబోమని కాంగ్రెస్ అభిమానులు హెచ్చరిస్తున్నారు ఏది ఏమైనా జగిత్యాల నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీలో ఈ వివాదం రోజు రోజుకు తీవ్రమవుతున్న పట్ల సర్వత్ర ఆందోళన నెలకొంది.

## యూరియా బుకింగ్ యాప్‌ను వెంటనే ఎత్తివేయాలి

మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ, జనవరి 31 (నినాదం):** యూరియా బుకింగ్ చేసే యాప్ ను వెంటనేఎత్తివేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్ట్ కింద ఆరు జిల్లాలను ఎంపిక చేసి ఆయా జిల్లాల నుంచి యూరియా బుకింగ్ యాప్ ద్వారా చేసే ప్రక్రియ వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎక్కువ శాతం చదువు లేని వారు ఉన్నారని, వారందరికీ యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసే విధానం తెలియక అవస్థలు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఈ విషయంపై ఆలోచించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. కౌలు రైతులకు, పట్టా పాస్ పుస్తకాలు లేని రైతులకు యూరియా తీసుకోవాలంటే ఏ విధంగా లభిస్తుందని ఆయన ప్రశ్నించారు. యాప్ ను ఎత్తివేసి రైతులకు అవసరం ఉన్న యూరియాను సరఫరా చేయాలని కోరారు. ఒకవైపు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించగా పోరాటాలు చేస్తుంటే వ్యవసాయం చేసే సమయంలో సైతం యూరియా కోసం పోరాటం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డిబ్బికార్ మల్లేష్, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి రవి నాయక్, పాండు, మల్సూర్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఏర్పుల అరుణ





**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని 24 వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఏర్పుల అరుణ అన్నారు. వనపర్తి పట్టణంలోని 24 వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మేము నిరంతరం పాటు పడుతూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పింఛన్లు, రుణాలను మంజూరు చేయించడానికి కృషి చేస్తానని చెప్పారు. ఇంటి స్థలాలు లేనివారికి డబల్ బెడ్రూం ఇళ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని, వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, కారు గుర్తుకు ఓటు వేయాలని ఏర్పుల అరుణ ఇంటింటికి వెళ్లి అభ్యర్థిస్తున్నారు. కాలనీలో ఐమాక్స్ లైట్లు వేయిస్తానని,వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటస్వామి, తోట బాలరాజు, ఎండి.హుస్సేన్, వి. రాజశేఖర్, జి.రవికుమార్, రాంబాబు,రాఘవేందర్, అలివేల, అరుణ, జయంతి, మంజుల, గట్టమ్మ, వినయ్ పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం తెలంగాణ
1 ఫిబ్రవరి 2026

### తెల్లబల్లి సొసైటీ ఇన్చార్జ్ సీఈవోగా

## మోత్కూరి రాజారావు నియామకం



**కోదాడ, జనవరి 31(నినాదం):**
తెల్లబల్లి సొసైటీ ఇన్చార్జ్ సీఈవోగా మోత్కూరి రాజారావు నేడు బాధ్యతలు చేపట్టనున్నారని సొసైటీ పర్సనల్ ఇన్చార్జ్ చంద్రకళ తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న సొసైటీ సీఈవో ప్రభాకర్ రావు రిటైర్మెంట్ కావడంతో శుక్రవారం ఆయనను వాయిలసింగవరం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ 29 ఏళ్లుగా సొసైటీ అభివృద్ధికి కృషిచేసిన సేవలను వారు కొనియాడారు. సొసైటీ అభివృద్ధికి ఇన్చార్జ్ సీఈఓ కి రైతులు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.

## కూచిపూడి తండాలో పశువైద్య శిబిరం



**కోదాడ,జనవరి 31(నినాదం):**
కూచిపూడి తండాలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ బాదావత్ హాజీ నాయక్ , ఉప సర్పంచ్ సీతా మహాలక్ష్మి కుమారస్వామి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. రైతుల ఆర్థిక పురోభివృద్ధి పశువుల ఆరోగ్యంపైనా ఆధారపడి ఉంటుందన్నారు. కావునా పాడి పశు వులకు సరైన సమయంలో వైద్యం అందించాలని సూచించారు. అనంతరం పశువైద్యాధికారి మధు పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భకోశ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు.

### భూ రీ -సర్వే పైలట్ ప్రాజెక్టులో

## గొండ్రియాల గ్రామం ఎంపిక




**కోదాడ, జనవరి 31(నినాదం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే పైలెట్ ప్రాజెక్టులో జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేయగా అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి అవ కాశం లభించింది. దీంతో రెం డు సంవత్సరాలగా భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ రీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ కార్యక్రమం ఫిబ్రవరి మూడవ తేదీన గ్రామసభ ద్వారా నిర్వహిం చనున్నారు.

## ముగిసిన జనజాతర

**మేడారం,జనవరి31(నినాదం):** మేడారం గద్దెపై కొలువై.. మూడు రోజులుగా పూజలందుకున్న సమ్మక్క తల్లిని భక్తుల జయజయధ్వానాల నడుమ పూజారులు వన ప్రవేశం చేయించారు. శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ వేడుక ఆద్యంతం ఉద్వేగభరితంగా సాగింది. అమ్మవారిని సాగనంపే క్రతువులో గిరిజన సంప్రదాయ సంగీత వాయిద్యాల చప్పుళ్లు.. కొమ్ముబూర శబ్దాలకు భక్తులు నృత్యాలు చేస్తుండగా.. శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. మిగతా గద్దెలపై కొలువై పూజలందుకున్న సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులను సైతం ఆయా గొట్ల పూజారులు తమ ప్రాంతంలోని గుళ్లకు తీసుకెళ్లారు. సమ్మక్కను బయటకు తీసుకొచ్చిన సందర్భంలో భక్తులంతా 'సమ్మక్క తల్లికి జై.. అందరినీ సల్లంగ చూడమ్మ'.. అని వేడుకుంటూ భక్తిపారవశ్యంతో ఓలలాడారు. ఆదివాసీ పూజారులు సమ్మక్కను గద్దె నుంచి తీసుకొని చిలకలగుట్టకు చేర్చే వరకు దారిపొడవునా భక్తులు వెంటనడిచారు.

# కమ్యూనిస్టుల ఉద్యమాలతోనే 10 లక్షల ఎకరాల భూ పంపిణీ

### -పీడిత ప్రజల పక్షాన నిలబడి పోరాడిన ఘనత కమ్యూనిస్టులదే




ఆర్మూర్, జనవరి 31 ( నినాదం): నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం గడుకోల్ గ్రామంలో ఆల్ కమిటీ ఫంక్షన్ హాలులో శనివారం రోజున వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమ పూర్తి సభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల పాపయ్య, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి ఎన్. దాసు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య, జిల్లా డివిజన్ నాయకులు పరుచూరి శ్రీధర్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు బి. సూర్య శివాజీ, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గౌతం కుమార్, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పి. మార్క్స్, భీమ్గల్ డివిజన్ కార్యదర్శి వడ్ల బాలయ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి సభకు విచ్చేసిన కామ్రేడ్స్ లను ఉద్దేశించి మాట్లాడారు. వందేళ్ళ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ ప్రస్థానంలో దేశంలోనే అనేక రంగాలను ప్రభావితం చేసి కదిలించిందని వారన్నారు. పెత్తం దారుల నిరంకుశ అవినీతి పరిపాలన, అట్టడుగు దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలను అణచివేసి, తమ కాళ్ళ కింద చెప్పుల కింద నొక్కి, వేట్టి చాకిరి చేపించుకుంటూ, కూడు,గుడ్డ, కనీస వేతనము ఇవ్వకుండా, ప్రశ్నిస్తే వారిని దూరం కారంతో దుర్భాషలతో దూషించి కొట్టి చంపడం, ఇదేమిటని ప్రశ్నిస్తే అందరికీ ఇదే గతి పడుతుందని బెదిరించి,అందరిని తమ గుప్పిట్లో పెట్టుకుని నిరుపేద బలహీన కుటుంబాలకు, ఆడపడుచులను మానభంగాలు చేస్తూ, నిరంకుశ పాలన కొనసాగించారని, ఇది వరించని ప్రజానీకం, దొరల, రావుల, అగ్రవర్ణాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అట్టడుగు బలహీన వర్గాల ప్రజలు చేతిలో కత్తి, కొడవళ్ళు, గుడ్డలు, ఆయుధాలు పట్టుకొని ఇల్లు వాకిలి విడిచి అడవి బాట పట్టి, కమ్యూనిస్టు పార్టీలో ఉద్యమాలను, పోరాటాలను కొనసాగించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు. రెడ్డి, రావుల, నైజాం లాంటి మతోన్మాద పిడికిలి బిగించి పార కొట్టారని వారన్నారు. తెలంగాణలో 1948 నుండి 52 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి నిరుపేదలకు 10 లక్షల ఎకనాల భూమిని నిరుపేద ప్రజలకు అందించడం జరిగిందన్నారు. అగ్రవర్ణాల ప్రజా నాయకులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తే, ఎంతోమంది పోరాట యోధుల కమ్యూనిస్టులకు సంకెళ్లు వేసి, ఎన్కౌంటర్లతో ప్రాణాలు తీరించి రక్తాన్ని ఏరులై పాలించాలని పారించడం జరిగిందని, అయినప్పటికీ కమ్యూనిస్టులు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నారని వారన్నారు. కమ్యూనిస్టుల రక్తం మరగళ్లతోనే గుడ్డలకు ఎర్ర రక్తం తో మార్చి, సుత్తే, కొడవలితో కమ్యూనిస్టు ను ఆవిష్కరించడం జరిగిందన్నారు. రష్యా,చైనా ఉద్యమాల అనంతరం, ప్రతి కార్మికులకు 8 గంటల పని మాత్రమే జీవో ఏర్పడి పని కల్పించడం జరిగిందని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ కూలీలకు 12 గంటల పని భారాన్ని పెంచుతూ జీవో అమలు చేసిందని, అట్టి జీవోను తొలగించే వరకు కార్మికుల సహకారంతో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తామన్నారు. జిల్లాలో ధర్పల్లి, సిరికొండ మండలాల పోరాట వీరులు యోధులుగా పేరుగాంచారని వారన్నారు. అన్ని కమ్యూనిస్టు పార్టీలను ఐక్యత దిశగా కృషి చేస్తున్నామని, అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకతాటిపైకి వస్తే తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి వచ్చి నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అరుణోదయ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేశారు.

## చౌటుప్పల్ పుర ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తి

### -126 అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం
### -ఎన్నికల అధికారి గుత్తా వెంకట్ రామ్ రెడ్డి



**మునుగోడు, జనవరి 31 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక సంఘ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన పూర్తయ్యాయని ఎన్నికల అధికారి, పుర కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి తెలిపారు. పుర సమరంలో 20 వార్డులకు సంబంధించి పలు రాజకీయ పార్టీల నుండి 191 సెట్ల నామపత్రాలను, 126 మంది అభ్యర్థులు సమర్పించారు. శనివారం స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియ స్థానిక ఆర్డిఓ వెల్మ శేఖర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. పుర ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేసిన నామ పత్రాలను అభ్యర్థి వయస్సు, కుల దృవీకరణ, బ్యాంకు వివరాలు నిషితంగా పరిశీలన చేసి 126 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి, పుర కమిషనర్ వెంకట్రాంరెడ్డి లు మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు సంభవించకుండా, పోలీసు బందోబస్తు మధ్యన ప్రక్రియను పూర్తి చేసినట్లు, ఎన్నికల నిబంధనలను పాటిస్తూ పారదర్శకతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు.

## గోపాల్ పేటలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 31 (నినాదం)** కేసీఆర్ పై రాజకీయ వేధింపులకు వ్యతిరేకంగా శనివారం గోపాల్ పేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీఆర్ఎస్ నేతలపై కేసులు, నోటీసులు పంపించడం దుర్మార్గమన్నారు. కెసిఆర్ కు నోటీసులు పంపి ఏమి సాధించలేరని, న్యాయమే గెలుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు, టౌన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ కాశినాథ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్, ఉప సర్పంచ్ కేశవులు, వార్డు సభ్యులు బాల చంద్రయ్య, ఆంజనేయులు, దాసరి రాజు, పెద్ద వెంకన్న, దేవయ్య, చెన్నూరు మొగుల్లాల్, ఎద్దుల గోపాల్, సత్యనారాయణ, గాజుల శ్రీనివాసులు, మన్యం నాయక్, శివ మూర్తి, వడ్డె గోపాల్, జహంగీర్, బత్తుల వెంకటయ్య, హర్యా, భాస్కర్, రాములు, సామ్య, హమాలి వెంకటయ్య, బైను మహేష్, ఆటో బాలాజీ, బోడి శ్రీనివాసులు, లక్ష్మయ్య, ఎద్దుల చెన్నయ్య, ఖాజా,చేనాగళ్ల శేషయ్య, బండారు వెంకటేష్, బండారు వెంకటయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కిరణ్‌కుమార్ బాటలో పయనించాలి




**సూర్యాపేట ప్రతినిధి జనవరి 31 (నినాదం) :**
కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ బాటలో నేటి యువతరం పయనించాలని పివైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వేములపల్లి కిరణ్ కుమార్ 35 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెల్లో ప్రజా సంఘాలను స్థాపించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, దూదిపాల ప్రవీణ్ , ఎం .శ్రీధర్ ,మధు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు స్పోర్ట్స్ టి షర్టుల పంపిణీ



**కమలాపూర్ జనవరి 31 (నినాదం)**
మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన తెలు గుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యంసాని రాజు అదే గ్రామానికి చెందిన క్రికెట్ టీం క్రీడాకారులకు శనివారం స్పోర్ట్స్ టి షర్టులను అంద చేశారు. ఈ కార్యక్రమంలో రాజుతో పాటు క్రీడాకారులు గునిశెట్టి చంద్రకాంత్, కొండం రాకేష్ ,కొండం మహేష్ ,బాసిరి నాగరాజు ,సిద్ధం సాంబరాజు, దూలం శ్రీకాంత్ ,దూలం రంజిత్ ,మామూనూరి సంజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారి ఏఈకి యాదవ సంఘం నేతలు సన్మానం



**మునుగోడు, జనవరి 31 (నినాదం):**
విద్యుత్ సేవలలో విశేష ప్రతిభ కనబరిచిన మునుగోడు నియోజకవర్గం, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్ యాదవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర వేడుకలలో జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పి ఆకాంక్ష యాదవ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం చౌటుప్పల మండల, పట్టణ యాదవ సంఘ కమిటీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సతీష్ యాదవ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారి పురస్కారం రావడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ శాలువతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో, గుండెబోయిన అయోధ్య యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, గంగనబోయిన వెంకటేష్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, నల్ల గణేష్ యాదవ్, ఆవుల ఏసు యాదవ్, ఆవుల మల్లయ్య యాదవ్, గుండెబోయిన వేణు యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్, గుణమోని బాలకృష్ణ యాదవ్, బద్దుల సుధాకర్ యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో పోలీసుల పనితీరు భేష్

### అధునిక టెక్నాలజీతో సమర్థంగా విధులు రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడి



**ములుగు,జనవరి31(నినాదం):** అదివాసీల సహకారంతో పోలీసులు జాతరలో ఉత్సాహంగా విధులు నిర్వహించారని రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. వనదేవతలను దర్శించుకున్న డీజీపీ.. కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించిన సీసీ పుటేజీల్లో జాతరలో భక్తుల రద్దీ, జాతరకు వచ్చే దారుల్లో ఉన్న ట్రాఫిక్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరలో పిల్లలు, వృద్ధులు తప్పిపోతే అచూకీ తెలుసుకోవడానికి గత జాతరల్లో జాప్యం జరిగేదని, కానీ ఈ జాతరలో కొత్తగా చైల్డ్ ట్రాక్ మేనేజ్‌మెంట్ సిస్టం అనే కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టి పిల్లలు, వృద్ధుల చేతులకు హ్యాండ్ బ్యాండ్ పెట్టడం ద్వారా క్యూఆర్ కోడ్ ద్వారా తప్పిపోయిన పిల్లలు, వృద్ధులను కనుక్కోవడం సులువ గా మారిందన్నారు తద్వారా బాధితులతో పాటు పోలీస్‌శాఖకు సంతృప్తిని కల్గించం దన్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ట్రైయినీ ఐపీఎస్, డీఎస్పీలు పని నేర్చుకునేందుకు జాతరలో విధులు కేటాయించామన్నారు. 1996లో తాను ట్రైనీ ఐపీఎస్‌గా ఉన్నప్పుడు మేడారం వచ్చానని, అప్పటికీ ఇప్పటికీ జాతరలో చాలా మార్పులు వచ్చాయన్నారు. జాతరకు వచ్చే అన్ని మార్గాల్లో రోడ్లను వెడల్పు చేసి, ట్రాఫిక్ జామ్ అయితే పక్క నుంచి పోయేందుకు ప్రత్యా మ్నాయ మార్గాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జామ్‌కు అస్కారం లేకుండా పోయిందన్నారు. డ్రోన్ లను ఏర్పాటు చేయడం ద్వారా జాతరలో ప్రతీ మూలకు జరుగుతున్న కార్యకలాపాల ను పరిశీలిం చేందుకు అనువుగా మారిందన్నారు. డీజీపీ వెంట మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్, రామగుండం పోలీస్ కమిషనర్లు సన్‌ప్రీత్ సింగ్, అంబర్ కిషోర్ ఝా తదితరులు పాల్గొన్నారు.

### ఎర్రచందనం స్మగ్లర్

## మొహమ్మద్ ముజామిల్ అరెస్ట్



**తిరుపతి,జనవరి 31(నినాదం):** కర్ణాటక రాష్ట్రానికి చెందిన అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ మొహమ్మద్ ముజామిల్‌ను ఏపీ ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ అధికారులు అరెస్టు చేశారు. పాత కేసుల్లో పరారీలో ఉన్న స్మగ్లర్లను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగానే ఎప్పటి నుంచో పరారీలో ఉన్న మొహమ్మద్ ముజామిల్‌ను పక్కా ప్రణాళిక ప్రకారం అదుపులోకి తీసుకున్నామన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, చిత్తూరు - నాయుడుపేట రోడ్డు తనపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేశాం. తిరుపతిలోని ఎస్పీ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు, ఎస్పీ శ్రీనివాస్, అదనపు ఎస్పీ కులశేఖర్ శనివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో టాస్క్‌ఫోర్స్ కఠిన చర్యలను చేపట్టింది. అక్రమ రవాణాను అరికట్టేందుకు నిరంతరం చర్యలు చేపడుతున్నాం. మరో వైపు జాతీయ, అంతర్జాతీయ స్మగ్లర్లపై ప్రత్యేక నిఘా పెట్టాం. ఎర్రచందనం దుంగలను చైనాకు ఎగుమతి చేస్తూ, అదే ముసుగులో శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా చేస్తున్నాడు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు సయ్యద్ అబ్దుల్ లతీఫ్ అలియాస్ సెట్టు, సేటుభాయ్, వాజీబ్‌తో అతడికి పరిచయం ఉంది. బెంగళూరుకు చెందిన రవి ద్వారా ఎర్రచందనం దుంగలు తక్కువ ధరకే కొనేవాడు. ఆ ఎర్రచందనం దుంగలను రైతుల వద్ద కొన్నట్టుగా ప్రభుత్వ అనుమతులు తీసుకొని, వాటిని చైనాకు అక్రమంగా రవాణా చేసి అధిక లాభాలు ఆర్జించేవాడు' అని విచారణలో తేలిందని టాస్క్‌ఫోర్స్ హెడ్ సుబ్బరాయుడు తెలిపారు.